# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్


హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 28 | మార్చి | 2025 | పేజీలు : 18


## డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలి

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

డంపింగ్ యార్డ్ సమస్యను శాసన సభలో లేవనెత్తిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



2 లో





# పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

వచ్చే డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి

రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: గత పదేళ్ల నుంచి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ పేజ్ -3 ప్యాకేజ్ 3 లో భాగంగా ఏర్పాటుచేసిన నూతన మోటార్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సాగు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి,

మిగతా 2లో..

## పుష్కర ఏర్పాట్ల పనులు నిర్ణీత సమయానికి పూర్తి చేయాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

5 లో



## నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ లో నగరానికి చోటు దక్కడం హర్షణీయం

నగర మేయర్ గుండు సుధారాణి

దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 9 నగరాల్లో నగరానికి దక్కిన స్థానం

2 లో



# పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం



మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంచనంగా ప్రారంభించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి చేరుకోగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సాగునీటి పారుదల శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ కు మంత్రులు చేరుకొని సొరంగం తో పాటు మోటార్ యూనిట్లను మంత్రులు పరిశీలించారు. అనంతరం దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే ఉన్న సాగునీటిపారుదల శాఖ అధికారులు, ఆస్ట్రియాకు చెందిన ఇంజనీర్ల బృందంతో మంత్రులు సమావేశమై నీటి పంపింగ్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్. నాగరాజు , యశస్విని రెడ్డిలతో చేరుకున్నారు. దేవాదుల పైపు ద్వారా రిజర్వాయర్ లోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును అన్ని రకాలుగా పూర్తి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు మాట ఇస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి అన్ని ఫేజ్ లు, అన్ని లింకులు, అన్ని మోటార్లు, అన్ని పంపులను పూర్తి చేస్తామన్నారు. ఒక పంపును ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగలుగుతున్నామని తెలిపారు. మరో రెండు పంపులను 15 రోజుల్లోగా ఆన్ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రాజవరంలోని పంపింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత పదేళ్లుగా పెండింగ్లో ఉన్న దేవాదుల, ఉమ్మడి నల్గొండలోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే విధంగా సాగునీటి ప్రణాళిక రూపకల్పనతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్ పంపులు ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు.

### రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే

### ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం; మంత్రి పొంగులేటి

రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడచిన 15 నెలలలో రైతుల పట్ల ఇందిరమ్మ ప్రభుత్వం ప్రేమ, అభిమానం ఎలా ఉందో ప్రత్యక్షంగా అనేక సందర్భాలలో మీరు గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం శ్రద్ధతో నెరవేరుస్తుందన్నారు. ఆనాడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. దేవాదుల మూడో దశకు సంబంధించి ప్రారంభించాలనుకున్నా మని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అయిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన కొంత ఆలస్యమైనప్పటికీ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో



నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ శాఖ అధికారులతో పనులను పూర్తి చేయించే విధంగా టెక్నికల్ ఇబ్బందులు వచ్చిన వాటన్నింటినీ అధిగమించి విజయవంతంగా నీటి పంపింగ్ చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 600 క్యూసెక్కుల నీటిని విడుదలవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాలను ఇందిరమ్మ ప్రభుత్వం మరింత సస్యశ్యామలం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలూ, ముఖ్యంగా రైతుల పక్షపాతి అయిన ఇందిరమ్మ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల మూడో పేజ్ పంప్ హౌస్ మోటార్ల ద్వారా రబీ సీజన్లో పంటలను కాపాడాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను సాగునీటిపారుదల శాఖ మంత్రి ఆదేశించి పనులన్నీ పూర్తి చేయగా మోటార్ ను ఆన్ చేయడం జరిగిందన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్న సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ పి ప్రావీణ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాగునీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.







## నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్‌లో

# నగరానికి చోటు దక్కడం హర్షణీయం

### నగర మేయర్ గుండు సుధారాణి

### దేశవ్యాప్తం గా ఎంపిక చేసిన

### 9 నగరాల్లో నగరానికి దక్కిన స్థానం

వరంగల్ టౌన్, మార్చి 27, న్యూస్ సూర్య: నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్-2 లో నగరానికి చోటు దక్కడం హర్షణీయం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వ డబ్ల్యు ఆర్ ఐ ప్రతినిధులతో బల్దియా ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని నిర్వహించిన ప్రజెంటేషన్ ను వీక్షించి సమర్థవంతం నిర్వహించుటకు తగు మార్పులు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గతం లో నర్సింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్-1 లో భాగం గా బల్దియా చక్కటి ప్రతిభను కనబరచి పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి ప్రతిభను పరిగణలోకి తీసుకొని ఫేజ్-2 లో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 9 నగరాల్లో జీ డబ్ల్యూ ఏం సి మరో మారు ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. ఫేజ్-2 లో భాగం గా నగరం లో చేపట్టాల్సిన పనులను డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దృశ్య మాధ్యమం ద్వారా ప్రదర్శిస్తూ ఏర్పాటు చేయాల్సిన మోడల్ పార్క్ లను వివరించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో నియోజక వర్గానికి ఒక మోడల్ పార్క్ ఏర్పాటు చేసే విధం గా ఉండాలని పలు మార్పులను సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు శ్రీనివాస్, సంతోష్ బాబు, డి ఈ కార్తీక్ రెడ్డి, ఏ ఈ రాగి శ్రీకాంత్, డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలి

హనుమకొండ, మార్చి 27, మేజర్ న్యూస్ సూర్య: డంపింగ్ యార్డ్ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపే విధంగా సంబంధిత శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం శాసన సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మ డికొండ డంపింగ్ యార్డ్ సమస్యను లేవనెత్తారు. మడికొండ డంపింగ్ యార్డ్ వల్ల సుమారు 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభలో ప్రస్తావించారు. సాయంత్రం సమయంలో డంపింగ్ యార్డ్ నుండి వెలువడే పొగ వల్ల ప్రజలు ఊపిరి తీసుకోలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. గతంలో వరంగల్, కరీంనగర్, హుజూరాబాద్, పరకాల పట్టణాలకు ఉపయోగపడే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని అధికారులకు సూచించారని తెలిపారు. కానీ ఇప్పటి వరకు డంపింగ్ యార్డ్ తరలింపు విష యంలో ఏలాంటి పురోగతి లేదని వివరించారు. గత ప్రభుత్వంలో ప్రయత్నించినా ఫలితం లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రిని కలిసి డంపింగ్ యార్డ సమస్య ను వివరించినట్లు తెలిపారు. వరంగల్ నగర ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా సంబంధిత శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 27 (మేజర్ న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి కళాశాల రూపొందించిన 2025-26 సంవత్సరానికి అడ్మిషన్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఆవిష్కరించారు. కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి, కళాశాల అందిస్తున్న సౌకర్యాలను, గత సంవత్సరము కళాశాల విద్యార్థులు వివిధ ఉన్నత విద్య పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలతో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, న్యాకు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల అడ్మిషన్ కై దోస్త్ కన్వీనర్ డాక్టర్ జె శంకర్, దోస్త్ కమిటీ సభ్యురాలు అధ్యాపకురాలు బి శిరీష పాల్గొన్నారు. కళాశాల అడ్మిషన్లు పెంచడానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



గణపురం రూరల్ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన బాలాజీ వినీషా సాయికిరణ్, దంపతుల కుమార్తె సాన్విక మొదటి పుట్టినరోజు సందర్భంగా గురువారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన వినీషా సాయికిరణ్, దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## పేద ముస్లిం కుటుంబాలకు పండగ సామాగ్రిని అందజేసిన ఎండి నేహాళ్



కాజీపేట మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని 63వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎండి నేహాళ్ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా పండగ సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, సోషల్ మీడియా సభ్యులు బైరబోయిన రమేష్ యాదవ్, రూమ్మేష్, మహమ్మద్, షబ్బీర్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గణపురం రూరల్ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ ఎల్ కేజీ యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీ లో బోధించిన పాఠ్యాంశాలు చారట్స్ డెమో ప్రదర్శనలు వివిధ కృత్యాలు రైమ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు స్వయంగా చాట్ లోని ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు విద్యా విధానంలో విద్యార్థులకు టీచర్స్ ట్రైనింగ్ పిల్లల విద్యా కౌశలాలు మెరుగుపరచడానికి ప్రైమరీ టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు తల్లిదండ్రులు పిల్లలమెరుగైన విద్యాభ్యాసం చాలా బాగున్నాయని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రైమరీ టీచర్ సహాయంతో యజమాన్యం కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులకు ఎల్ కేజి యూకేజీ కిన్డర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం తద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డిగ్రీలు మెడల్స్ ప్రధానం చేశారు పాఠశాల ప్రీపెయిడ్ టీచర్స్ పేరెంట్స్ ని సాధారణంగా ఆహ్వానించారు పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ సార్ మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్ , పబ్బ శంకర్ గౌడ్ సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# కుల ఆదాయ ధ్రువీకరణ అర్జీలను వెంటనే ఆన్లైన్ చేయాలి



కమలాపూర్ మార్చ్ 27 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చింది. దీని కోసం కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పెట్టడంతో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం మీ సేవలో క్యూ కడుతున్నారు. మీ సేవలో

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన యువసేన నాయకులు

అప్లై చేసిన వారికి వారం రోజులు గడుస్తున్నప్పటికీ ఎమ్మార్వో కార్యాలయంలో అర్జీలు పెండింగ్ లోనే ఉండడంతో నిరుద్యోగ యువకులు నిరాశకు గురవుతున్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కి దరఖాస్తు గడువు వారం రోజులు మాత్రమే ఉండడంతో సమయానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు రాకపోవడంతో రాజీవ్ యువ వికాసం పథకానికి అప్లై చేసుకునేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్జీలు వచ్చిన వెంటనే ఆన్లైన్ చేయాలని కోరుతూ యువసేన ఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. రోజు వారీగా వస్తున్న అప్లికేషన్లను ఏ రోజుకు ఆ రోజు వెంటనే ఆన్లైన్ చేయాలని కోరారు. తద్వారా ప్రతి ఒక్కరూ రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన ఎన్జీవో అధ్యక్షులు మండ అశోక్, సభ్యులు చిలుక రాజేందర్, బైరి రాజేష్, కిన్నెర రవీందర్, మాటం శ్రీను, బైరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో రైతన్న..!!

### సాగు నీటి కోసం కోటి కష్టాలు

తాడ్వాయి మర్చి 27మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నర్సింగాపూర్ రైతులు సాగునీటి కోసం కోటి తిప్పలు పడుతున్నారు. చేతికందే పంట కళ్ళ ముందే ఎండి పోతుంటే గుండెలు బాదు కుంటున్నారు. రెక్కలను పిండి చేస్తే సాగునీటి కోసం అష్ట కష్టాలు పడి మోటార్ల ద్వారా పంటలను కాపాడుకునేందుకు ప్రోక్రేన్లతో గుంతలను తీస్తూ దాని ద్వారా మోటర్లు ఏర్పాటు చేసుకొని వరి పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.



## కోనాయ మాకుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు పెండింగ్ నిధులు విడుదల చేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



గీసుగొండ మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొనాయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ కు పెండింగ్ నిధులను మంజూరు చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.అసెంబ్లీలో ఎంఎల్ఏ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2007 లో శంకుస్థాపన చేశారని,లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఇప్పటికే 95 శాతం వరకు పూర్తయ్యాయని అన్నారు.సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పెండింగ్లో ఉందని అన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ ను మే నెలలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం సాగు,తాగునీటి రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు



-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

-పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు

స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి

-నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి

-సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 27,మేజర్ న్యూస్ (సూర్య):సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ , అదనపు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో₹ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సదరం పెన్షన్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిద్ధం, తదితర అంశాలపై సంబధిత అధికారులతో కలిసి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ కృష్ణవేణి, డిఈఓ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, ఏపిడి జయశ్రీ, నలిని సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దేవాదుల ప్రాజెక్టులో కడియం శ్రీహరి పాత్ర సున్నా

### బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, మార్చి 27,మేజర్ న్యూస్(సూర్య):దేవాదుల ప్రాజెక్టు నిర్మా ణం విషయంలో కడియం శ్రీహరి పాత్ర సున్నా అని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు.గురివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజయ్య దేవాదుల ప్రాజెక్ట్ 3వ దశ నీటి విడుదలపై సంచలన వ్యాఖ్యలు చేశారు ప్రాజెక్ట్ తొలి రెండు దశల అభివృద్ధికి కూడా కడియం సహకరించలేదని ఆరోపించారు.దేవాదుల ప్రాజెక్ట్ నుంచి స్టేషన్ ఘనపూర్కు నీరు రాలేదని, దీనికి కడియం శ్రీహరి ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాజయ్య మండిపడ్డారు.15 సంవత్సరాలు దేవాదులపై కడియం కనికరం చూపలేదని అన్నారు. ఇప్పుడు ఆయన దేవాదుల ప్రాజెక్ట్ సృష్టికర్త అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.కడియం మాయ మాటలకు సీఎం, మంత్రులు మోసపోవద్దని అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ అభివృద్ధిలో తాను చేసిన కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇటీవల స్టేషన్ ఘనపూర్లో జరిగిన రేవంత్ రెడ్డి సభ భయ భ్రాంతుల్లో జరిగిందని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలని రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని ఇదే రేవంత్ రెడ్డి ఇప్పుడు వాళ్లను ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు.ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని ఒక పార్టీలో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలని కడియం శ్రీహరికి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు.తాను దేవన్నపేట పంప్ హౌసును ముట్టడి చేయడం వల్లే కాంగ్రెస్ సర్కారు దిగొచ్చి 3 వ ఫేజ్ నీటిని విడుదల చేయడం జరిగిందని ఇది తన పూర్వజన్మ సుకృతమని అన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,జిల్లా నాయకులు కనకం గణేష్,చింత శ్రీనివాస్, మధు,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారెపల్లి ప్రసాద్, మండలాధ్యక్షుడు గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డిఎన్ లోకేష్ కుమార్



జనగామ అర్బన్, మార్చి 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ అన్నారు. గురువారం, సెర్ఫ్ సీఈఓ డి. దివ్య దేవరాజన్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేసే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్యను గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటును స్వయం సహాయక సంఘాల మహిళలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామగ్రి అందించాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల గురించి మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. గన్ని బ్యాగుల రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం గోదాములు లేని మండలాలను గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోదాములను నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ లకు సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలచే రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం ఎగుమతి చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాల కలెక్టర్ లు ప్రత్యేకంగా సమీక్ష సమావేశాలు నిర్వహించి, దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. నూతన దరఖాస్తుల్లో వివరాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛను పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పింఛను మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించి, ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిల్లో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. మహిళలు చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, దిశానిర్దేశం చేశారు.జిల్లాలో ఎంత మంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది వంటి వివరాలను పరిశీలించి, సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని తెలిపారు. పెట్రోల్ బంక్ ల నిర్వహణకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. వీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హాతీరాం, ఎల్డిఎం శ్రీధర్, డీఈఓ రమేష్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను వినియోగించి

# రైతులు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,మార్చి 27, మేజర్ న్యూస్ సూర్య: వినూత్న శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించి అధిక రాబడి పొంది ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ లోని రంగషాయిపేట ఎస్ కే ఫంక్షన్ హాల్ లో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ముగింపు సమావేశానికి గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆధునికమైన విత్తనాలు, తగినంత విద్యుత్ సరఫరా సులభతరమైన మార్కెట్ అందుబాటులో పొందేటట్లు చూసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు ఉత్పాదక మేళాలురైతుల్లో కొత్త అధ్యాయానికి బాటపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలో ఒక నూతన అధ్యాయాన్ని జోడిస్తాయని అన్నారు.మండలాల్లో కూడాఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు .ఈ మేళా ద్వారా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఎఫ్పిఓలు అభివృద్ధి సాధించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించేలా ఒక ఎఫ్ పి ఓ తయారు చేసిన టీ కప్పుల మాదిరిగా వినూత్నంగా ఆలోచించి ఆవిష్కరణ చేయాలని అన్నారు. రైతు ఉత్పాదక సంస్థల ద్వారా రైతులు ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్ ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేసుకోవాలన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి సంగీతలక్ష్మి, సంఘటితంగా నిర్వర్తించవలసిన కార్యక్రమాలు, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, వ్యవసాయం పౌల్ట్రీ, పశువుల మరియు





గొర్రెల పెంపకం, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పెద్ద స్వామి, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ మరియు ఎగుమతి తదితర అంశాలపై, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ శరత్ బాబు, విత్తన ఉత్పత్తి, వివిధ లైసెన్సులు పొందే ప్రక్రియ, హిందుస్థాన్ ఇండియా లిమిటెడ్,వెంకట సుధాకర్ సురక్షిత పురుగుమందుల వాడకంపై అవగాహన, సంయుక్త సంచాలకులు, మార్కెటింగ్ శాఖ శ్రీనివాస్ మార్కెటింగ్ లింకేజీ పైన అవగాహన, జిల్లా సహకార శాఖ అధికారి నీరజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఉమా రెడ్డి వ్యవసాయ సాగులో అధునాతన పద్ధతులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వరంగల్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి వాణిజ్య అంశాల పైన, కరాని రాజేష్ ఎండుమిర్చి ప్రాసెసింగ్, విలువ జోడింపు, ఎగుమతుల పైన అవగాహన కల్పించారు. మేళలో వివిధ ఏఫ్ పీ ఓలు 40 స్టాళ్ళుఏర్పాటు చేయగా, అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన స్టాల్ నిర్వాహకులకు. కలెక్టర్ చేతుల మీదిగా ప్రథమ, ద్వితీయ , తృతీయ నగదు బహుమతులు అందించడం తో పాటు 37 స్టాళ్ల ఎఫ్ పీ ఓ ప్రతినిధులకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలు కలెక్టర్ అందజేశారు. మూడు రోజుల మేళాలో సుమారు 40 ఎఫ్.పి.ఓలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయని, విక్రయించాయని, దాదాపు 2500 మంది రైతులు ఈ మెళను సందర్శించారు. సుమారు లక్షన్నర రూపాయల ఎఎఫ్ పీఓల ఉత్పత్తులు స్టాళ్లలో అమ్మకాలు జరిగాయి. కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రమన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్ మోహన్ రావు , నాబార్డు ఏజీఎం రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ వరంగల్ రాజు, కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్, మామునూరు రాజన్న, జిల్లాకు చెందిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మండల, క్లస్టర్ మరియు గ్రామస్థాయి అధికారులు, 600 మందికి పైచిలుకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఏర్పాట్ల పనులు నిర్ణీత సమయానికి పూర్తి చేయాలి

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 27 మేజర్ న్యూస్:సరస్వతి పుష్కరాల ఏర్పాట్ల పనులు నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయడం కోసం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రతివారం జరుగుతున్న పుష్కరాల పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు విఐపి పుష్కర ఘాట్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ లో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటుతో పాటు గోదావరి తీరంలో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టిన రోడ్డు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మిషన్ భగీరథ ద్వారా మంచినీటి ట్యాంకు నిర్మాణం పైపులైను ఏర్పాటు, పార్కింగ్ స్థలాల వద్ద నీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా టెంట్ సిటీ ఏర్పాటు చేయనున్నందున వివిధ పరిశ్రమల టెంట్ సిటీ ఏర్పాటు కు స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని



ఆదేశించారు. విద్యుత్ శాఖ ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు, కరెంట్ పోల్స్ మార్చే ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పంచాయితి శాఖ ద్వారా పారిశుధ్య పనులు చేపట్టాలని అదనపు సిబ్బందిని నియమించాలని తెలిపారు. తాత్కాలిక ఆర్.టి.సి బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులు తమ పనుల వద్ద క్షేత్ర స్థాయిలో పర్యటించి ఏప్రిల్ 30 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా ప్రతి వారం సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి అధికారి నిబద్ధతతో జరుగుతున్న పనులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపి ఓ నారాయణరావు, సిపిఓ బాబా రావు, డిపో మేనేజర్ ఇందు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నుకు వన్ టైమ్ సెటిల్మెంట్ పథకం

## పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ

## పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 27, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పట్టణ,స్థానిక సంస్థలకు ఆస్తి పన్నుపై 90 శాతం బకాయి వడ్డీని మాఫీ చేసే వన్ టైమ్ సెటిల్మెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం తెలిపారు . ఆస్తి పన్ను పై వన్ టైమ్ సెటిల్మెంట్ చేసుకునే అవకాశం మార్చి 31 వరకు మాత్రమే ఉందని తెలిపారు. వన్టైమ్ సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను చెల్లించే వారికి పన్ను వడ్డీ బకాయిలపై 90 శాతం రాయితీ వస్తుందన్నారు .ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఇప్పటికే ఆస్తి పన్నును వడ్డీ బకాయిలతో చెల్లించిన వారికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ కి సంబందించి గ్రామ పంచాయతీ పరిధిలో 35,615 దరఖాస్తులు రాగ అందులో 3713 మంది మాత్రమే రుసుము చెల్లించారని తెలిపారు. జనగామ, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో 22553 దరఖాస్తు లు రాగ 1013 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని పేర్కొన్నారు. జనగామ పరిధిలోని కూడా కి సంబందించి 3241 దరఖాస్తు లు రాగ ఇప్పటి వరకు 341 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని ఇప్పటివరకు దాదాపు 640 మందికి ప్రొసీడింగ్ లను జారీ చేశామని తెలిపారు. మిగతావారికి కూడా త్వరగా ప్రొసీడింగ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు . ఎల్ ఆర్ ఎస్ రుసుము పైన 25 శాతం ఉన్న రాయితీ కూడా మరో 4 రోజుల్లో ముగియనుందని ఈ అవకాశాన్ని కూడా దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ , మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం రెడ్ క్రాస్ భవనంలో సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ కు రెడ్ క్రాస్ పాలక వర్గ సభ్యులు పూల మొక్క అందించి సన్మానించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ ను శాలువా, షీల్ తో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, పెద్ది వెంకట నారాయణ గౌడ్, బొమ్మినేని పాపిరెడ్డి , ఈ. వి. శ్రీనివాస్ రావు రాష్ట్రపాలకవర్గ సభ్యులు, పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి, డాక్టర్ హెచ్. సంధ్యారాణి, చెన్నమనేని



జయశ్రీ, బిళ్ళ రమణా రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ కు ఎంపిక కావడం పట్ల హర్షం



గణపురం రూరల్ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: గణపు రం మండల కేంద్రా నికి చెందిన ఇంజపెల్లి వర్షంత్ జవహర్ నవో దయ విద్యాలయం మామునూరు వరం గల్ లో .సీటు సాధిం చడం పట్ల ప్రోబెల్ మోడల్ హై స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. మండల కేంద్రా నికి చెందిన ఇంజపెల్లి కిరణ్ సంజన,ల కుమారుడు ఇంజపెల్లి వర్షంత్ ఎంతో కష్టపడి చదివి సీటు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ , యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డిలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వర్షంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## కరెంటుతో చేపల వేట ప్రాణాంతకం

### విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్



నర్సింహులపేట, మార్చి27 సూర్య మేజర్ న్యూస్.కరెంటుతో చేపల వేట ప్రాణాంతకమని విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ అన్నారు.గురువారం మండ లంలోని ఇటీవల కాలంలో రామన్నగూడెం,కొమ్ములవంచ గ్రామాల్లో చేపల వేటకు వెళ్లి మరణించిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనం తరం మాట్లాడుతూ చేపల వేటకు వెళ్ళినప్పుడు విద్యుత్ వైర్ల వాడకం ప్రమాదకరమని విద్యుత్తో చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు.ఈ విషయాన్ని ఇతరులకు కూడా తెలియజేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు.కుటుంబానికి దూరమవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ మధుసూదన్,స్థానిక ఏఈ పాండు నాయక్,సిబ్బంది పాల్గొన్నారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలి



### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

### జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 27 మేజర్ న్యూస్:సెర్ఫ్ లక్ష్యాల సాధన కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపిలకు పెండింగ్ కమీషన్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రైవేటు ఆర్డర్లు సైతం స్టిచింగ్ చేపట్టాలని సూచించారు. నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు.సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో యాసంగి ధాన్యం కొనుగోలుకు ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణ నీయంగా పెంచాలని తెలిపారు.ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగో లు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాల్లో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపిలకు కేటాయించాలని తెలిపారు. ధాన్యం దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నూతన కేంద్రాలు ఏర్పాటు సైతం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణకు మహిళా సంఘాలకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలతో రైస్ మిల్లుల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేస్తామని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న వృద్దులు మరణిస్తే అర్హతను బట్టి జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి పింఛన్లు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ లో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ ను ఆదేశిం చారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉన్న వివరాలు అందచేయాలని సంబంధిత అదికా రులను అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాములు, డిఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డిపిఎస్ చట్టంపై అవగాహన సదస్సు

### నేరస్తులకు శిక్షపడేలా అధికారులు చర్యలు చేపట్టాలి

### ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 27 (మేజర్ న్యూస్): నేరస్తులకు శిక్ష పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్స్ సూచించారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసు ఆఫీసర్ లకు ఎన్డీపీఎస్ చట్టం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వినతి మేరకు





తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో యొక్క డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు డీఎస్పీ నర్సింగరావు ములుగు వచ్చి, చట్టం పైన అవగా హన కలిగించారు. చట్ట ప్రకారం అనుసరించవలసిన నియమ నిబంధనలు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈసాక్ష్య అప్లికేషన్ గురించి, విచారణలో దాని ఉపయోగం గురించి వివరించారు. తదనంతరం విచారణ అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానమిచ్చి సందేహ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తాను అడగగానే ములుగు జిల్లా కు డీఎస్పీని పంపిన సందీప్ శాన్డిల్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగుకు వచ్చి జిల్లా అధికారులకు చట్టంపై అవగాహన కలిగించిన



డీఎస్పీని అభినందించారు. జిల్లాలో ఎన్డీపీఎస్ కేసుల విచారణలో నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, కేసులలో నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని, ములుగు జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని అధికారులను ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రమేశ్, సిఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్, సీఐ ములుగు శంకర్, సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, రైటర్లు, సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమ వెంచర్ రాళ్ల తొలగింపులో

# అధికారి వెనకడుగు



### ఒక రియాల్టర్ గోడను కూల్చి మరో రియాల్టర్ వెంచర్లో రాళ్లను తొలగించకపోవడం పై వ్యక్తం అవుతున్న విమర్శలు

### రియాల్టర్ల కాసుల కోసం అధికారి కథానాయకుడిగా మారాడా?

తొర్రూర్ మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య) : పట్టణ కేంద్రంలో అక్రమ వెంచర్లు గత కొంతకాలంగా, రియాల్టర్లు ఇష్ట రాజ్యాంగ ప్లాట్లు చేసి అమ్మకాలు చేస్తున్నారు. ఈ అక్రమ వెంచర్లకు అనుమతులు లేకున్నా, ప్లాట్లు చేసి అమ్మకాలు జరుపుకోవడం విశేషం. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సర్వే నగర్ ప్రాంతంలో ఎలాంటి నోటీసులు లేకుండా ఓ రియాల్టర్ గోడను కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చి వేశారని వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దాని వెనుక భాగంలో ఉన్న సర్వే నెంబరు 60, 62 లో అక్రమ వెంచర్, ఉన్న కూడా అందులో రెండు మూడు రాళ్ల మాత్రమే తొలగించి, కొత్త నాటకానికి అధికారి తెరలేపడంతో చర్చనీ అంశంగా మారింది. ఆ అక్రమ వెంచర్లో రాళ్ల తొలగించకుండా రియాల్టారుకు కొమ్ము కాయడంతో ఈ వ్యవహారం తీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. రియాల్టర్ అధికారులను సైతం బుట్టలో





వేసుకున్నాడని వదంతులు వినిపిస్తున్నాయి. కానీ స్థానికులు మాత్రమే ఇది నిజమే అంటున్నారు. రియాల్టర్ల రీల్ దందాకు, ఆ అధికారి కథానాయకుడిగా కనిపించడం విశేషం. ఒక రియాల్టర్ ఫోన్ చేసి కంప్లైంట్ చేస్తే మరో రియాల్టర్ ది కూల్చివేయడం కమిషనర్ చేసే పని కాదని స్థానికులు నివ్వెర పోతున్నారు. అక్రమ వెంచర్ల దందాకు కమిషనర్ కొమ్ము కాయడంతో ప్రభుత్వ ఖజానాకు గండి. ఇలాంటి రియాల్టర్ల నయా దందాకు అధికారులు చేతివాటాలకు ఆశపడి, స్వలాభం కోసం ఈ దందాను ఆపలేకపోతున్నారనే వినికిడి. రియాల్టర్ల అక్రమ వెంచర్ల, వ్యవహారంపై, వారి కొమ్ముకాస్తున్న కమిషనర్ పై, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని ప్లాట్ల కొనుగోలుదారులకు న్యాయం చేయాలని స్థానికుల కోరుతున్నారు.ఈ అంశంపై సూర్య పత్రిక తొర్రూర్ డివిజన్ ప్రతినిధి చరవాణి ద్వారా కమిషనర్ ను వివరణ కోరగా సర్వి నగర్ అక్రమ వెంచర్లకు ఎవరికి ఎలాంటి అనుమతులు లేవని, కూల్చివేసిన గోడకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, పక్కనే ఉన్న మరొక రియాల్టర్ అక్రమ వెంచర్ యొక్క రాళ్ళను ఎందుకు తొలగించ లేదంటే, వాటిని రేపు నోటీసులు ఇచ్చి పూర్తిగా తొలగిస్తామని చెప్పడంతో పలు అనుమానాలకు తావిస్తుంది.



## హోరా హోరీగా జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

నర్సంపేట, మార్చి 27,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట కోర్టులో బార్ అసోసియేషన్ నూతన కమిటీ కోసం జరిగిన ఎన్నికలు స్థానిక ఎన్నికలను తలపించాయి. గురువారం రోజున జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడు గా కొడిదేల సంజయ్ కుమార్ 22 ఓట్లతో తన ప్రత్యర్థి ఆర్ లక్ష్మీ నారాయణ పై గెలుపొందారు. మొత్తం 39 ఓట్లు ఉండగా 35 మంది ఓటర్లు ఓట్లు వినియోగించుకున్నారు. కొడిదేల సంజయ్ కుమార్ (22) ఓట్లు,ఆర్ లక్ష్మీ నారాయణ(13) ఓట్లు వచ్చాయి. ఉప అధ్యక్షుడు గా కొంగరీ రాజు, ప్రధాన కార్యదర్శి గా మోటురి రవి, కోశాధికారి గా దాస్యం రంగనాథస్వామి,ఈసీ మెంబర్స్ గా బొడ్డుపెల్లి అజయ్, లావుడ్య తిరుమాల్ చౌహాన్, ఎం.ప్రభాకర్,ఎం.ఎం కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకుఎన్నికల అధికారులు కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి పాల్గొని గెలుపొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు, పదిమందికి జరిమానా

వరంగల్ లీగల్: మార్చి 27 :మేజర్ న్యూస్ (సూర్య)మద్యం సేవించి వాహనాన్ని నడిపిన హనంకొండ రవీందర్ కు 2 రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప గురువారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో మంగళ ,బుధవారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారుడు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తి అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు గురువారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తి అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ ఆ వ్యక్తిని పరకాల సబ్ జైలుకు తరలించారు. అలాగే మోటారు వాహన చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడిపిన పదిమంది వ్యక్తులకు రూపాయలు 9,600/- జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

# శ్రీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న డాక్టర్ కాళీప్రసాద్ రావు

దామెర సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని కొగిల్వాయి గ్రామ శివారులో గల శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామిని పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కాళీ ప్రసాద్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి దర్శించుకొని పూజలు నిర్వహించారు. తదనంతరం కాళీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో జీవించడానికి ఆ దేవదేవున్ని ప్రార్థించానన్నారు. దర్శించుకున్నవారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచంగురు ప్రసాద్,మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,జిల్లా కౌన్సిల్





సభ్యులు పొడాల మధుకర్,మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజ్,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,గురిజాల శ్రీరామ్ రెడ్డి,మంద రమేష్ మల్క ప్రసాద్, ౖఅఇఖి డైరెక్టర్ మాదారపు రతన్ కుమార్,వీసం రమణారెడ్డి,సూర చందర్,కొట్టే రమేష్, శక్తికేంద్ర ఇన్చార్జి పెరుక శ్రీను,కొట్టే రాజు,బూత్ అద్యక్షులు చుక్క మహేందర్,కనుకుంట్ల క్రాంత్ కుమార్,మంద మనోజ్,నూకల రవీందర్,చెక్క సతీష్, సమ్మిరెడ్డి,గోగుల సమ్మిరెడ్డి,గండు పరశురామ్,బూత్ అధ్యక్షులు చెల్పూరి రాజు,నూకల రవి, ముఖేష్,శివ,రాజు, హరీష్,సైలని,కార్తీక్, రచన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి మర్చి 27మేజర్ న్యూస్ సూర్య: మండల నూతన తాహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబు ను స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసీ వారికీ శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు ,మండల సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ మండల నాయకులు నూనావత్ శ్రీను,బండారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమై న చర్యలు చేపట్టాలి



పెండింగ్ కమీషన్ బకాయిలు

ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి

నవంబర్ వరకు జిల్లా సమైక్య

భవనాల నిర్మాణం పూర్తి చేయాలి

సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి




వరంగల్, మార్చి 27, మేజర్ న్యూస్ సూర్య: సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈఓ డి. దివ్యదేవరాజన్ తో కలిసి సెర్ఫ్ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని



కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో సమావేశం లో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎస్పీ

## నమోదైన కేసుల వివరాల పురోగతిపై ఆరా

## బాధితులకు న్యాయం జరిగేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశం

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 27 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం వేసవికాలం అయినందున ప్రజలు సెలవులపై వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున, సురక్షితమైన చర్యలు తీసుకొనే విధంగా ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై






ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ రమేశ్, సిఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్, సీఐ ములుగు శంకర్, సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే

# భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 27 (మేజర్ న్యూస్ సూర్య) : కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. నూతన పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీకి స్పౌజ్ ఆధార కార్డ్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రము అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

### పెన్షన్ దారుల వివరాలను నమోదు చేయాలి

గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలో ఎంపీడీఓ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కోటంచ గర్భాలయ పునఃనిర్మాణానికి సూచనలు




## చరవాణి అందజేత

రేగొండ,మార్చి 27,మేజర్ న్యూస్ (సూర్య) : పోగొట్టుకున్న చరవాణిని తిరిగి భాధితునికి గురువారం ఎస్ఐ సందీప్ కుమార్ అందజేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గత రెండు నెలల క్రితం రేపాక గ్రామానికి చెందిన నరసయ్య పరకాలకు వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో సుమారు రూ.18000 విలువ గల తన చరవాణి పోయింది. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రేగొండ ఎస్సై ఎన్.సందీప్ కుమార్ ఆధ్వర్యంలో అట్టి ఫిర్యాదు స్వీకరించి సిఈఐఆర్ పోర్టల్ నందు నమోద్ చేసి, సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పోయిన చరవాణిని గుర్తించారు. గురువారం ఎస్ఐ సందీప్ కుమార్ చేతుల మీదుగా గుర్తించిన చరవాణిని తిరిగి బాధితునికి అందజేశారు.

### దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వళ్ళీనాయక్

రేగొండ,మార్చి 27,మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ స్థపతి వళ్ళీ నాయక్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆలయాన్ని





సందర్శించి గర్భాలయ పునః నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టేందుకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవాదాయ శాఖ ఎస్ఈ దుర్గాప్రసాద్, డిఈ రమేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, ఆలయ చైర్మన్ భిక్షపతి, ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేని సంపత్ రావు, శ్రీనివాస్,సంపత్ రావు,శివాజీ,కోటేశ్వరరావు, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



### వరంగల్ డీఈఓ - జ్ఞానేశ్వర్

### ఘనంగా గీసుగొండ గెజిటెడ్ హెడ్మాస్టర్

### మిడివెల్లి పట్టాభి ఉద్యోగ విరమణ సన్మానసభ

గీసుగొండ మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య)సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మిడివెల్లి పట్టాభి ఉద్యోగ పదవీ విరమణ అభినందన సన్మాన సత్కార కార్యక్రమం,స్థానిక హైస్కూల్ మైదానంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సన్మాన సత్కార కార్యక్రమానికి స్థానిక హైస్కూల్ ఇంచార్జ్ విటోభా అధ్యక్షత వహించగా,వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్, జనగాం జిల్లావిద్యాశాఖాధికారి రమేష్ ,యూటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు చావ రవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజు,పిఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్,గీసుకొండ ఎంపిడిఓ కృష్ణవేణి,ఎంఈవో సాంబయ్య,వివిధ మండలాల ఎంఈవో లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టాభి బంధుమిత్రులు పాల్గొన్నారు.అనంతరం డీఈఓ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఉపాధ్యాయ వృత్తిని క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి వేలాది మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాడని కొనియాడారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు.ఈ సందర్భంగా పట్టాభిని జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్ ఘనంగా సన్మానించి,అభినందించారు.

# సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్

### పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అందజేసిన పోలీసులు




భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 27 మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారంసెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న సెల్ ఫోను లను తక్కువ సమయంలో భూపాలపల్లి పోలీసులు బాధితులకు అప్పగించారు. వివిధ సమయాల్లో బాధితుల సెల్ ఫోన్ లు మిస్సవ్వగా, అ వివరాలను పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ నెంబర్ ను వెబ్ సైటులో కివెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరిచి 16 మంది ఫోన్లు రికవరీ చేసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ కు సంబధిత వివరాలు వెబ్ సైటులో కి వెళ్లి అందులో పూర్తిగా వివరాలు నమోదు చేసిన తరువాత వారి సెల్ ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని, ఈ సాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ నరేష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రికవరీ,ఎస్ఐ మాలోత్ సురేష్

### 1930కి డయల్ చేయడంతో

### డబ్బు తిరిగొచ్చేలా చేసిన పోలీసులు

నర్సింహులపేట మార్చి 27 సూర్య మేజర్ న్యూస్: సైబర్ నేరగాళ్లు చేసిన డబ్బులు రికవరీ ఎస్ఐ సురేష్. 1930 డయల్ చేయడంతో డబ్బులు తీసుకొచ్చేలా చేసిన పోలీసులు . మండల కేంద్రానికి చెందిన ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రూ 80 వేలు పోలీసులు రికవరీ చేశారు.బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ 1930, పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దర్యాప్తు ప్రారంభించి సైబర్ నేరగాళ్ల ఖాతాలను స్తంభింపజేసి డబ్బును రికవరీ చేశారు.సాంకేతిక ఆధారాల ద్వారా సైబర్ నేరస్థులు డబ్బును ఏ ఖాతాలకు మళ్లించారో గుర్తించి ఆ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును బాధితుల ఖాతాల్లో జమ చేశారు. సైబర్ మోసాలు ఈ ఆధునిక సమాజంలో రోజురోజుకీ పెరిగిపోతున్నారు. ఇన్నాళ్లు ఇలాంటి వారిని గుర్తించడం కఠినంగానే ఉండేది కానీ వారితో పాటు పోలీసులు కూడా కొత్త పంథాలను



ఎంచుకోవడంతో ఇలాంటి దాడులకు పాల్పడేవారిని గుర్తించి వారి నుంచి సొమ్మును దాదాపుగా రికవరీ చేస్తున్నారు. మండల కేంద్రంలో రమేష్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి 80 వెలు రూపాయలు డబ్బులు మోసపోయానని తెలుసుకున్న ఆ వ్యక్తి 1930కి డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై నర్సింహులపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని ముందుగా నిందితుల బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేయించారు. అనంతరం బాధితుడు పోగొట్టుకున్న డబ్బు వివరాలు తెలుసుకొని అతనికి అందేలా చేశారు.పోగుట్టుకున్న డబ్బును రికవరీ చేసి అప్పగించిన పోలీసులకు ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ పోలీస్ స్టేషన్కు వచ్చి కృతజ్ఞతలు తెలిపాడు. సైబర్ నేరగాళ్లు పోగుట్టుకున్న డబ్బును సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల నేరగాళ్ల ఖాతాను సీజ్ చేసి డబ్బును రికవరీ చేయవచ్చని ఎస్ఐ మాలోత్ సురేష్ సూచించారు.బాధితులు వారి ఖాతాలో డబ్బులు పోగొట్టుకున్నట్లయితే ఆలస్యం చేయకుండా 1930కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వారు పంపిన లింకులు తెరచి మోసాలకు గురవుతున్నారన్నారని అన్నారు.ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మాలోత్ సురేష్ సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం

# ప్రశాంత జీవితం గడపాలి

### ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య

### ఘనంగా ఎల్ఎఫ్ఎల్హెచ్ఎం

### తిప్పని కష్ణమూర్తి పదవి విరమణ వేడుకలు

గణపురం రూరల్ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితం గడపాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం ధర్మరావుపేటలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన తిప్పని కష్ణమూర్తి గౌడ్ పదవి విరమణ వేడుకలు మండల కేంద్రంలోని నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వత్తి ఎంతో ఉన్నతమైనదని ఆ వత్తికి వన్నెతెచ్చిన వ్యక్తిగా కష్ణమూర్తి నిలుస్తారని అన్నారు. ఇంతకాలం కష్టపడి పనిచేసిన ఆయన పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. సమావేశం అనంతరం వివిధ ఉపాధ్యాయ, సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు కష్ణమూర్తి గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ కార్యక్రమంలో బాలాజీ రవి సభా కార్యక్రమాలు నిర్వహించగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి



శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రాథమిక పాఠశాల గణపురం ప్రధానోపాధ్యాయులు దూలం కుమార్ స్వామి గౌడ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి రిటైర్డ్ డాక్టర్ శ్యాంసుందర్ మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ డిటీఎఫ్ బాధ్యులు వీరయ్య జెడ్పిహెచ్ఎస్ జంగేడు పీజీహెచ్ఎం అశోక్ , మామిండ్ల మల్లికార్జున గౌడ్, ఇమ్మడి వెంకన్న, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఒకే దేశం ఒకే ఎన్నిక - దేశాభివృద్ధికి దోహదం చేస్తుంది

### బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ

### కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి

టేకుమట్ల మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: టేకుమట్ల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అవగాహన సదస్సుకి ముఖ్య అతిథిగా కార్యక్రమం జిల్లా కన్వీనర్ బిజెపి భూపాలపల్లినియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి హాజరై కార్యకర్తలకు ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల కలిగే ప్రయోజనాల గురించి పార్టీ కార్యకర్తలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలోని మన బీజేపీ ప్రభుత్వం దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహణ ధ్యేయంగా మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీ వేసి వారి సిఫార్సుల మేరకు దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సుముఖంగా ఉందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక వలన కలిగే ముఖ్యమైన ప్రయోజనం ప్రజాధనం ఆదా, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వల్ల ఎన్నికల నిర్వహణకు అవుతున్న ఖర్చులో వేల కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందని ఆ నిధులను ప్రజా సంక్షేమం కోసం వెచ్చించవచ్చు. అలాగే ప్రజా సంక్షేమం పై దృష్టి సారించాల్సిన ప్రజా ప్రతినిధుల సమయం





తరుచుగా జరిగే ఎన్నికల వల్ల వృధా అవుతూ ప్రజా సంక్షేమమానికి విఘాతం కలుగుతుంది. అలాగే తరుచుగా జరిగే ఎన్నికల వల్ల వచ్చే ఎన్నికల కోడ్ వల్ల కూడా సంక్షేమ పథకాలకు అంతరాయం కలగడం వల్ల ప్రత్యక్షంగా ప్రజల పై ప్రభావం పడుతుంది. ఎన్నికల నిర్వహణ అనేక విభాగాల భాగస్వామ్యంతో కూడుకున్న పని అని , తరుచుగా జరిగే ఎన్నికల వల్ల ఎన్నికల నిర్వహణలో భాగస్వాములాయే సిబ్బంది భద్రతా బలగాల వల్ల వారి పనిచేసే విద్యా శాఖ శాంతిభద్రతలు కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉంటుందని, ఒకేసారి ఎన్నికల నిర్వహణ వల్ల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విభాగాల సిబ్బంది వారి సమయాన్ని ఎక్కువ కాలం ప్రజా సమస్యల పై సంక్షేమమ్ పై వెచ్చించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రయోజనాలన్నీ వివరిస్తూ ఒకే దేశం ఒకే ఎన్నిక పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య, గుర్రపు నాగరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ రావు, సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి , బిక్కినేని సంపత్ రావు, గుండెబోయిన తిరుపతి, తక్కళ్లపల్లి రామా రావు బట్టల మొగిలి నంసాని రమేష్ అంకళ్ళ స్వామి కిషన్ రావు అమీర్ శెట్టి రమేష్ దేశెట్టి లక్ష్మయ్య పంజాల కుమార్ డాక్టర్ రాజయ్య ఉడుత రామచందర్ మహేందర్ శ్రీపతి శివ అనిల్ రామ్మోహన్ రావు తదితరుల పాల్గొన్నారు.



## అమ్మవార్లకు భక్తులు

## సమర్పించిన బంగారం వెండి తూకం

తాడ్వాయి మర్చి 27మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ వనదేవతలకు భక్తులు సమర్పించిన బంగారం వెండి ని కళ్యాణమండపంలో గురువారం తూకం వేశారు. జనవరి నుంచి మార్చి వరకు హుండీలలో వచ్చినటువంటి మిశ్రమ వెండి బంగారం ఈవో రాజేందర్, కవిత పరకాల విజన్ ఇన్స్పెక్టర్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు గోల్ల్స్మిత్,మునేందర్, కృష్ణయ్య, చందా వెంకటేశ్వర్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో తూకం వేశారు.సమ్మక్కకు 042 గ్రాముల బంగారం, వెండి03-110 గ్రాములు, సారలమ్మ బంగారం 014 గ్రాములు, వెండి02-500 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గణపురం అంగడి వేలం

గణపురం, రూరల్ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: నేడు శుక్రవారం గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగడివేలాన్ని నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల. విజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే అంగడిని 2025 -26 సంవత్సరానికి గాను వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనాలని కోరారు. వేలంలో పాల్గొనడానికిరెండు లక్షల రూపాయలు మొదట డిపాజిట్ గా గ్రామ పంచాయతీకి చెల్లించి రసీదు తీసుకోవాలని తెలిపారు.

## నేడు ఇఫ్తార్ విందు

## తహశీల్దార్ మోసిన్ ముస్తబా



రఘునాథపల్లి, మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య:-రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లీం సోదరులకు నేడు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ఎండీ మోసిన్ముస్తభా తెలిపారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ రోడ్డులోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 6గంటలకు జరుగు ఇఫ్తార్ విందుకు స్టేషన్ ఘనపూర్ శాసనస భ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరుగుతుందని ముస్లింసోదరులు అధిక సంఖ్యలో హాజరై ఇఫ్తార్ విందును స్వీకరించాలని కోరారు.

## మంత్రివర్గంలో డాక్టర్

## రామచంద్రనాయక్ అవకాశం కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల యువజన ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్




నరసింహుల పేట మార్చి 27 సూర్య మేజర్ న్యూస్. మంత్రివర్గంలో రామచంద్రనాయక్ అవకాశం కల్పించాలి, మండల కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్, విద్యావంతుడు స్నేహ శీలి నిరంతరం ప్రజల్లో కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన మహా నాయకుడు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి డోర్నకల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలపేతం కోసం కృషిచేసి నిరంతరం కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న మహా నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ మంత్రి పదవి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మండల యూత్ పక్షాన కోరుకుంటున్నారు.

# కాంగ్రెస్ లో విభేదాలు లేవు

## సమన్వయంతో పని చేస్తున్న కడియం

## సంతృప్తిలో క్యాడర్

## జిల్లా గ్రంథాలయ సంస్థ

## చైర్మన్ మారుజోడు రాంబాబు



రఘునాథపల్లి మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య:-స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని కొత్త పాత కాంగ్రెస్ పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ కడియం కావ్య ముందుకెళ్తున్నారని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. గురువారం వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు టిపిసిసి వేసిన మండల గ్రామ కమిటీలు మాత్రమే ఉన్నావని మరియు ఇప్పటివరకు ఇచ్చిన వచ్చిన ఇందిరమ్మ కమిటీలు,మార్కెట్ కమిటీలు కానీ మరే ఇతర నామినేటెడ్ పదవులు గాని మండల కమిటీ మరియు సీనియర్ నాయకులు సూచించిన వారికి మాత్రమే ఇచ్చారని అన్నారు. ఈనెల 16న ముఖ్యమంత్రి బహిరంగ సభకు జన సమీకరణ కూడా గ్రామ మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగినదని అన్నారు. రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కొత్త పాత తేడా లేకుండా గ్రామ పార్టీ మండల పార్టీ నిర్ణయాల మేరకే అభ్యర్థులను ఎంపిక చేసుకుని కడియం శ్రీహరి,కడియం కావ్య నాయకత్వంలో వారిని గెలిపించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, సీనియర్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి బాష్ మియా, గుగులోతు కొమురెల్లి, లోనే శ్రవణ్ కుమార్, అల్లిబిల్లి కృష్ణ, పెర్ని రవి, బిర్రు మధు, ఎండి షబ్బీర్ మియా, కడియం యువసేన నాయకులు వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటాల ద్వారానే

# రైతుల సమస్యలు పరిష్కారం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



జఫర్ గడ్, మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య:రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలని, రైతాంగ పోరాటాల ద్వారానే రైతుల సమస్యలు, వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రామాలయం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, మండలంలో ఉన్న గ్రామాల్లో పేరుకుపోయిన పలు సమస్యలు, రైతులకు ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ తాసిల్దార్ శంకరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నూటికి 70 శాతం మంది రైతులు వ్యవసాయ మీద ఆధారపడే ఉన్నారు. వారికి సరియైన సదుపాయాలు కల్పించకపోవడంతో పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల్లో వ్యవసాయ రంగానికి సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే, మోడీ ప్రభుత్వం మాత్రం సబ్సిడీలు ఇవ్వకుండా అంబానీ, ఆదానిలాంటి కార్పొరేట్ సంస్థలకు వస్తావా పలుకుతున్నారని, వేలాది ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు దారా దత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం సాగునీటి కోసం ఏ ఒక్క ప్రాజెక్టును కూడా సంపూర్ణంగా నిర్మించలేకపోయాని ఎద్దేవ్వ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా రుణమాఫీ పూర్తి అయిందని అసెంబ్లీలో ప్రకటించడం మోసపూరిత చర్య అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రైతులకు బ్యాంకులో ఎంత అప్పు ఉన్న రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని. ఇప్పటివరకు రెండు లక్షల రూపాయల పైన రైతులకు రుణమాఫీ చేయడం లేదని విమర్శించారు. తెలంగాణలోనే జనగామ జిల్లాలో జాఫర్గడ్ మండలంలో భూగర్భ జలాలు అట్టడిగి రైతుల పంటలు పూర్తిగా ఎండిపోవడం జరిగింది. ప్రతి పంటకు ఎకరానికి నష్టపరిహారం 50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. ఆరు గ్యారెంటీల పథక అమలుపైన, స్థానిక సమస్యల పైన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, వరంగల్ డిక్లరేషన్ లో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి గద్దెనెక్కి ఏడాదిన్నర నడుస్తున్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వివరించడం ప్రభుత్వ అసమర్థతకు అర్థం పడుతుందన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను పూర్తిగా సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పేదల ఓటుతో గెలిచిన ఎంపీలు ప్రజా సమస్యలు పార్లమెంటులో లేవనెత్తడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. పార్లమెంట్ సభ్యులు జీతాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ పేదల సమస్యలపై పరిష్కరించడంలో లేదని ఆందోళన చెందారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నేడు వందల మందితో జరిగిన ధర్నా, భవిష్యత్తులో వేల మందితో జరిపేందుకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరంతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ శంకరయ్యకు అందజేయగా, అందించిన తాసిల్దార్ తన పరిధిలో సమస్యలను పరిష్కరిస్తా, సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, రాపర్తి రజిత, నల్ల తీగల శ్రీనివాస్ , నక్క యాకయ్య, ముక్కెర రాజు, అజయ్, రాములు, రమేష్, రాజు, నరేష్, వెంకటమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలే ప్రజలను కాంగ్రెస్ వైపు నడిపిస్తున్నాయి

## పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

## రాయపర్తి లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

రాయపర్తి మార్చి 27 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి యొక్క అభివృద్ధి కోసం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలే ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లిస్తున్నాయని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన 30 కుటుంబాలు మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా





ఝాన్సీ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలన కొనసాగుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పథకాలు పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు వస్తున్నారని అన్నారు పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి అధిక నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు పార్టీలో అందరూ సమానమేనని కష్టపడ్డ వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు పార్టీల్లో చేరిన వారిలో మహమ్మద్ రజియా బేగం మహబూబా నైమా రేష్మ సర్వర్ జయ బుల్ ఎస్కే పాషా యాకుబ్ భాష లు ఉన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నాయకులు ఆకుల సురేందర్ రావు ఎండి నయీమ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలలో నే మెరుగైన విద్య



## ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి,మార్చి 27(మేజర్ న్యూస్ సూర్య): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టై, బెల్ట్, షూస్, స్కూల్ యూనిఫామ్స్ లను అందజేశారు విద్యార్థులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు.విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టం తో చదివి ఉన్నతంగా ఎదగాలని అన్నారు పాఠశాలలో ఇంకా ఏమైనా మౌలిక వసతులు కావాలంటే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి ₹తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,మాజీ సర్పంచ్ ₹వశపాక కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు ₹సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ యూసఫ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి



## యూనివర్సిటీ శాస్త్రవేత్త రవీందర్

తాడ్వాయి మర్చి 27మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లాలోని రైతులు పి వి నర్సింహా రావు వెటర్నరీ యూనివర్సిటీ,మత్స్య పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైరా, నల్గొండ, సూర్యాపేట, మునుగోడు ప్రాంతంలలో చేపల పెంపకం గురించి యూనివర్సిటీ శాస్త్రవేత్త రవీందర్ క్షేత్ర పర్యటన లో మత్స్య కారులకు రైతులకు వివిధ రకాల పెంపకం గురించి అవగాహన కల్పించారు.విదేశాలలో పాటించే రీ సైక్లింగ్ ఆక్వా సిస్టమ్ పెంపకం గురించి వివిధ రకాల చేప పిల్లల ఉత్పత్తి పేపకం, కొర్ర మీను పిల్లలు ఉత్పత్తి రైతు ల వ్యవసాయం క్షేత్రం లోని చెరువులు గురించి వివరించారు. రైతులు లాభసటిగా ఆధునిక పద్ధతులు పాటించలి అని కోరారు. ఈ కార్యక్రమం లో గిరిజన మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన సురేందర్, చేర్ప రవీందర్, చర్ప చంద్ర శేకర్,వజ్జ నరేందర్,యాళం విక్రమ్,పాయం నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ రామన్నకు జోహార్లు

## ఆదివాసీ లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కుంజ రాము చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘన నివాళి

గోవిందరావుపేట, మార్చి 27 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు నియోజ కవర్గం కొత్తగూడ మండలం కేంద్రం మోకాళ్ళపల్లి గ్రామంలో ఆదివాసుల హక్కులకై అభివృద్ధికై అభ్యున్నతికై నిరంతరం పోరాడి అసువుల బాసిన ఆదివాసి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క భర్త విప్లవ యోధుడు కామ్రేడ్ కుంజా రామన్న 20వ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కామ్రేడ్ రామన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సూర్య, విప్లవ గాయకురాలు విమలక్క, గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్,



మోద్దులగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం శ్రవణ్, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కేటీపీపీ రీజినల్ అధ్యక్షుడిగా సముద్రాల రాజు



గణపురం రూరల్ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం అధ్యక్షులు పి. మాధవరావు ఆధ్వర్యంలో రీజనల్ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికలో కేటీపీఫీ రీజినల్ అధ్యక్షుడి గా సముద్రాల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె రమేష్, కే రాజయ్య ,బి శంకర్ , సెక్రటరీగా సిహెచ్ అశోక్ అడిషనల్ సెక్రటరీగా జలపతిరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన రీజనల్ కమిటీని కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ ,రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం.ఐలేష్ లకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ మాట్లాడుతూ... కేటీపీపీ లో నెలకొన్న సమస్యలను చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లగా చీఫ్ ఇంజనీర్ నూతనంగా ఎన్నికైన రీజనల్ కమిటికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కట్ల సదయ్య , జిల్లా సెక్రటరీ మల్లేశం , రాష్ట్ర కార్యదర్శి ఉమాదేవి, నూతనంగా ఎన్నిక కాబడిన రీజనల్ కమిటీ అధ్యక్షులు సముద్రాల. రాజు,,రీజనల్ సెక్రటరీ అశోక్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్,కోశాధికారిగా వేణుగోపాల్ రావు , కమిటీ సభ్యులు ఓ అండ్ ఎం ఆర్టీజన్,కార్మికులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



కాటారం, మార్చి 27, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం విలాసాగర్ గ్రామంలో నీ మసీదులో గురువారం యూత్ కాంగ్రెస్ నాయకుడు పూసాల శశికాంత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శశికాంత్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అట్టెం సత్తయ్య, పప్పుల రాజయ్య, చిగురు రాజు, మురుకుట్ల స్వామి, వీరబోయిన రాజసాగర్, పెండ్యాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## "రాజీవ్ యువ వికాసం" గడువు పెంచాలి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్



భీమదేవరపల్లి, మార్చి 27(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన "రాజీవ్ యువ వికాసం" పథకం గడువు పెంచాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకానికి మార్చి 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించగా, ఏప్రిల్ 5 వరకు గడువు ముగియనుంది. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పాన్ కార్డుతో పాటు క్యాస్ట్, లేటెస్ట్ ఇన్ కమ్ సర్టిఫికెట్ అడుగుతున్నారు. దీంతో యువతి, యువకులు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. క్యాస్ట్, ఇన్ కమ్ సర్టిఫికెట్స్ తెచ్చుకునేందుకు తిప్పలు పడుతున్నారని, పథకానికి దరఖాస్తు గడువు పెంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అర్హులైన వారందరికీ పథకాన్ని వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బెల్లంకొండ సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి



పాలకుర్తి మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఓదార్చారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఆయన తెలుసుకున్నారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జోగు గోపి, జంపాల రాజు, బత్తిని సోమయ్య, రమేష్ రాజా, మరియు గ్రామస్థాయి, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## "ఉపాధి" కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



భీమదేవరపల్లి, మార్చి 27(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది గురువారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. రోజురోజుకు ఎండలు ఉధృతంగా పెరగడంతో కూలీలు డీహైడ్రేషన్ కు గురి కాకుండా వైద్యాధికారిణి డా. రుబీన ఆదేశాల మేరకు ఆశా కార్యకర్త రాణి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృపాకర్, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

### సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా



పాలకుర్తి మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పాలకుర్తి నియోజకవర్గం లో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం. కొత్త పెన్షన్లు, ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు.రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ. వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందని.రైతుల వరి పొలాలు ఎండిపోయాయని ఎండిన పంట పొలాలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు. పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు నక్క రమేష్, వేల్పుల కొమురయ్య, సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఎల్లయ్య, చెరి పెల్లి కొమురయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## (కబరిస్తాన్) ముస్లిం స్మశాన వాటికలో గ్యాంగ్ వర్క్ నిర్వహించిన విజయశ్రీ రజా



కాజీపేట మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం వరంగల్ మహానగర పాలక సంస్థ 63వ డివిజన్ లో గల (కబరిస్తాను) ముస్లిం స్మశాన వాటిక లో రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు వారి పూర్వీకుల సమాధుల దగ్గరికి వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్ సిబ్బంది ద్వారా పెరిగిన చెట్లు, ముళ్లకంచెలు తీసివేసి శుభ్రం చేయడానికి గ్యాంగ్ వర్క్ నిర్వహించిన డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు రోజా( ఉపవాస దీక్షలు) నిర్వహిస్తుంటారు. రంజాన్ పండుగ సందర్భంగా కొంతమంది ముస్లిం సోదరులు వారి పెద్దల జ్ఞాపకాలను పంచుకోవడానికి ముస్లిమ్స్ స్మశాన వాటికకు వస్తుంటారు. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పెరిగిన చెట్లను, ముళ్లకంచెలను మున్సిపల్ సిబ్బందితో కలిసి శుభ్రం చేయడం జరిగింది. అలాగే ఈదుగా దగ్గర అన్ని హంగులతో త్వరలోనే ఈద్గాను ముస్తాబు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న, జవాన్ సురేందర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రనాయక్ కు మంత్రిగా అవకాశం కల్పించాలి


### - కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్

మరిపెడ,మార్చి 27,మేజర్ న్యూస్(సూర్య):లంబాడి సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ కోరారు.గురువారం మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో తమ లంబాడ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాల్సిందే,త్వరలో మంత్రి మండలి విస్తరణ జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మంత్రి కావడానికి అన్ అర్హతలు ఉన్నాయన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 50 వేల పైబలుకు మెజారిటీ తో గెలుపొంది రికార్డు సృష్టించిన నాయకుడు అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతూ ఆనతి కాలంలోనే నియోజక వర్గ ప్రజలతో పాటు జిల్లా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.గడచిన బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ జిల్లా అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురైంది కావున



సీఎం రేవంత్ రెడ్డి యువకుడైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని, పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో నర్సంపేట ఎమ్మెల్యే సతీమణి పూజలు



పాలకుర్తి మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సతీమణి దొంతి శాలిని రెడ్డి కుమారుడు అభ్యుత్ రెడ్డి కుమార్తె అనన్య రెడ్డి స్వామివారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి రూ. 52,232 విరాళం అందజేశారు. అనంతరం అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపరింటెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు సిబ్బంది, పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రికరణ పథకం మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### మహిళా రైతులకు మాత్రమే 50% సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు.

### నడికుడ మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్.



నడి కూడ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా రైతులకు వ్యవసాయ యంత్రాలు సబ్సిడీలో ఇచ్చేందుకు సువర్ణ అవకాశం కల్పించిందని ఈ సువర్ణ అవకాశాన్ని నడికుడ మండలంలోని గ్రామాల మహిళా రైతులు వినియోగించుకోవాలని నడికుడ మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఎం. ఏ ఎం. పథకం కింద మహిళ రైతులకు వ్యవసాయ భూమి పట్టా పాస్ పుస్తకాలు కలిగిన మహిళా రైతులకు మాత్రమే 50% సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించబడుతుంది. ఈ పథకం కింద నడికుడా మండలానికి 5- బ్యాటరీ స్ప్రేయర్లు .(జనరల్ 4- ఎస్టి -2),5.పవర్ స్ప్రేయర్లు (జనరల్ 4, ఎస్టి -1), 2 రోటవేటర్లు (జనరల్ -1 ఎస్సీ 1) ట్రాక్టర్ కు సంబంధించిన యంత్ర పరికరాలు (జనరల్) లకు కేటాయించడం జరిగింది.అదేవిధంగా జిల్లా పరిధిలో 1-డ్రోన్ (జనరల్ ), మరియు నియోజకవర్గ పరిధిలో పవర్ టిల్లర్- (ఎస్ టి) ట్రాక్టర్ -1(జనరల్), బండ్ ఫార్మర్-1(జనరల్-), పవర్ విడర్-1(జనరల్), బ్రష్ కట్టర్-1(జనరల్), స్ట్రా బేలర్-1(జనరల్) కేటాయించబడింది.

కావున కావలసిన మహిళా రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మరియు ట్రాక్టర్ కు సంబంధించిన యంత్ర పరికరాలకు రిజిస్ట్రేషన్ పేపర్ తో సహా దరఖాస్తును నడికుడ మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం/రైతు వేదిక యందు ఈనెల 29వ తేదీలోగా అందజేయాలని నడికుడ మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ తెలియజేశారు.

## మంత్రివర్గంలోఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు అవకాశం కల్పించాలి

### - యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆవుల సురేష్





దంతాలపల్లి,మార్చి27 (సూర్య న్యూస్) విద్యావంతుడు స్నేహశీలి మృదుస్వభావి నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లో ని మంత్రి వర్గం లో చోటు కల్పించాలని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆవుల సురేష్ అన్నారు,గురువారం దంతాలపల్లి లో పత్రిక విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ 10 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడుప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడుఆయనకు మంత్రి పదవి ఇవ్వడం వలన ప్రజల కష్టాలని తీరుతాయని అన్నారు, నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలి కోరుకునే మంచి వ్యక్తి అని అన్నారు,ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడు32 లక్షల మంది ఉన్న లంబాడ జాతికి న్యాయం జరగాలంటే నిత్యం జాతి ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ మంత్రి పదవి ఇవ్వాలి తన వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా నిలిచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అత్యధిక మెజార్టీగా గెలిచిన ప్రజా నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ అత్యధిక గిరిజనులకు ఉన్న నియోజకవర్గం నుండి గెలిచిన ఎమ్మెల్యేగా మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుందిని అన్నారు విద్యా వైద్యం ఆర్థిక అన్ని రంగాలలో అవగాహన కలిగిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ వారికి మంత్రి పదవి ఇవ్వాలని మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ గారిని రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గాన్ని కోరుతున్నట్లు తెలియజేశారు

## కొత్తకొండ వీరన్న హుండీ ఆదాయం లెక్కింపు



భీమదేవరపల్లి, మార్చి 27(మేజర్ న్యూస్ సూర్య):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. స్వామివారి హుండీ ఆదాయం రూ.7,66,429 నగదు వచ్చినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ఈ ఏడాది జనవరి 30 నుంచి మార్చి 26 వరకు భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో వచ్చిన ఆదాయం గా తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మొత్తాన్ని కొత్తకొండ యూనియన్ బ్యాంకులో జమ చేయనున్నట్లు ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్, సదానందం, యాటపోలు శ్రీనివాస్, మాడిశెట్టి కుమారస్వామి, ఆలయ అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, రమేష్, సందీప్, శివకుమార్, శ్రావణ్, ఆలయ సిబ్బంది శ్రీధర్, అనూష, రాజు, సరస్వతి సేవాసమితి సభ్యులు, రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పై విచారణ చేయాలి




### - మరిపెడ పాస్టర్స్ ఆధ్వర్యంలో నిరసన

మరిపెడ,మార్చి 27,మేజర్ న్యూస్(సూర్య):దైవ సేవకులు క్రైస్తవ లోకానికి ఎనలేని సేవ చేసి రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రముఖ క్రైస్తవ పెద్దలు పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి క్రైస్తవ లోకానికి తీరని లోటనీ,ఆయన మృతిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని క్రైస్తవ మత పెద్దలు ఉప్పల జాషువా వెంకటేశ్వర్లు కోరారు.గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మరిపెడ మండలం పరిధిలోని పాస్టర్లు క్రైస్తవ సోదరులతో కలిసి ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై పాస్టర్ ప్రవీణ్ కు నివాళులర్పించి,ఆయన మృతి మిస్టరీ పై విచారణ చేయాలని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి సాధారణ ప్రమాదం లా కనిపించడం లేదని, హెల్మెట్ ధరించిన మృతి చెందడం నమ్మశక్యంగా లేదని,కావాలనే కొందరు దాడి చేసి హత్య చేసి, ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తుందని ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చి లౌకిక దేశంగా చాటి చెప్పాలన్నారు.లేని పక్షంలో దీనిని ప్రభుత్వ హత్యగా భావిస్తామని అన్నారు.ఈ నిరసనలో మండల ప్రెసిడెంట్ ఎస్ దావీదు,వైస్ ప్రెసిడెంట్ ఐ దేవరాజు,జనరల్ సెక్రెటరీ దేవ సహాయం,జాయింట్ సెక్రెటరీ కె ఉపేంద్ర పాల్, ట్రెజరర్ డి రాజేష్, సలహాదారులు ఈ భాస్కర్,సిహెచ్ రామాచారి, ఉప్పల జాషువా,పాష్టర్ ఆర్ మహేందర్,మిఖాయేల్,ఎస్ మత్తయ్య,ఎల్ సామ్యూల్,జె మోహన్,సిహెచ్ స్వర్ణక్క,కే జీవన్,పాస్టర్ ఇస్సాకు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు



### - దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్

దేవరుప్పుల మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య):పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు టిఎస్ 30 టి 8934 గల అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మండల పరిధిలోని సింగరాజపల్లి గ్రామ నుండి అక్రమంగా తరలిస్తున్నారని తెలిసి హుటాహుటిన ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి ఆ వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి పిట్టంపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ గుగులోత్ రాజు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా ఇలాంటి అక్రమ రవాణాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐ వెంట పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సదయ్య కానిస్టేబుల్ లు యాకేష్ ప్రవీణ్ నరేష్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్



పాలకుర్తి మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని తమ గ్రామ పంచాయితీల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలనిగురువారం చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పలు గ్రామాల తాజ మాజీ సర్పంచ్ లను పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్, ఎస్ఐ లింగారెడ్డి.ల లు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో విస్నూర్ తాజా మాజీ సర్పంచ్లు నకీర్త యాకయ్య, జరుపుల బాలునాయక్, దారవత్ బాలునాయక్, ముస్కు కర్ణాకర్ లు ఉన్నారు.

## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు



పాలకుర్తి మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం లోని జానకిపురం కు చెందిన గడ్డం యకయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా బాల్య మిత్రులు పదవ తరగతి 1993 -94 బ్యాచ్ కి చెందిన మిత్రుల సహకారంతో రూ. 10,500 రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు గూడూరు, షాపల్లి, గోపాలపురం, తిరుమలగిరి మరియు ఈరవెన్ను గ్రామాల స్నేహితులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల కేంద్రంలోని ఈజీఎస్ సిసి రోడ్డు ప్రారంభం



పాలకుర్తి మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ స్కూల్ నుంచి హనుమాన్ టెంపుల్ వెళ్లే రోడ్డు ఈజీఎస్ వర్క్స్ తో సీసీ రోడ్డు పనులను పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ గాదేపాక ఎల్లయ్య గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, మండల కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదేపాక భాస్కర్, పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, కామారపు సునీల్, ఆకుల నాగరాజు, కమ్మగాని శోభన్, గాదె నర్సిరెడ్డి, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# నడికుడ మండల కాంగ్రెస్ నాయకుల సన్నాహక సమావేశం





## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలి

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్.

నడి కూడ మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మలహాలరావు ఇంటి ఆవరణలో ఏఐసీసీ పీసీసీ డిసిసి మరియు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నడికుడ కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలోజై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం తీసుకొచ్చారని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశించిన ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలోప్రతి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని సూచించారు, జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డా . మలహాల్ రావు నడికుడ మండల మాజీ జడ్పీటీసి కోడెపాక సుమలత కర్ణాకర్, పాడి కల్పనా దేవి ప్రతాప్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు పార్నెం మల్లారెడ్డి,పెద్దబోయినా రవీందర్ యాదవ్,తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, గ్రామ కమిటీ అధ్యక్షులు.వివిధ కమిటీ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దు





## బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నడిదే నరసింహారెడ్డి, మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన మాజీ వార్డ్ సభ్యులు తోటకూరి రామ్ చందర్ తండ్రి తోటకూరి యాదయ్య ఇటీవల మరణించగా గురువారం వారి కుటుంబాలను వేరువేరుగా సందర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. బాధిత కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు లోడంగి వెంకటేశ్వర్లు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి నాయకులు తోటకూరి కిష్టయ్య గండిపల్లి యాకయ్య జహీందర్ బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అరాచకాలను అడ్డుకునేది భారాసతోనే సాధ్యం



## మండల పార్టీ అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి

## ఎర్రబెల్లి గూడెంనూతన గ్రామ పార్టీ ఎన్నిక

నెల్లికుదురుమార్చి 27 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీఅన్యాయం జరుగుతుందని,కాంగ్రెస్ అరాచకాలను అడ్డుకునేది బారాస ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బారాస మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని బారాస పార్టీ కార్యాలయంలోమండల పార్టీ అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి అధ్యక్షతనఎర్రబెల్లి గూడెం గ్రామపార్టీ నూతనకమిటీనిఎన్నుకున్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బారాస ప్రభుత్వంలో ప్రజలందరూప్రతి సంక్షేమ పథకాన్ని అందుకుంటూ సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండిప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు.గ్రామ పార్టీ అధ్యక్షులుగాగజ్జి అశోక్, మండల పార్టీఉపాధ్యక్షులుగాగడ్డల రాము,గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగాగుండెబోయిన సంతోష్ పార్టీ ఆదేశాల మేరకు నియమించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,టౌన్ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆది రెడ్డి,బత్తిని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తాం-జెసి వీర బ్రహ్మచారి



కేసముద్రం,మార్చి 27: అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని జెసి కె.వీర బ్రహ్మచారి అన్నారు. గురువారం కేసముద్రం మండలంలోని నారాయణ పురం గ్రామంలో నిర్వ హిస్తున్న భూ సర్వే ను జెసి వీర బ్రహ్మచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని,ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుందని, రెవిన్యూ అధికారులు చేపడుతున్న సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. రెవెన్యూ అధికారులు అన్నదాతలకు నష్టం జరగకుండా ఎంజాయ్ మెంట్ సర్వేను జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఎమ్మార్వో తాల్లూరి దామోదర్, డిఐలు,ఏడీలు, సర్వేయర్లు, ఆర్ఐలు, జూనియర్ అసిస్టెంట్లు, మాజీ ఎంపిటిసి ధరావత్ రవి నాయక్, మాజీ సర్పంచ్ పందుల లక్ష్మీపతి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం



భీమదేవరపల్లి, మార్చి 27(మేజర్ న్యూస్ సూర్య):నిషేధిత పొగాకు ఉత్పత్తులను ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో గురువారం ముల్కనూర్ పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా ఏపి 36 డబ్ల్యూ 1479 నంబర్ గల ఆటోలో కొత్తకొండ గ్రామానికి చెందిన ఎండి హుస్సేన్ బాబా హుజురాబాద్ నుంచి గ్రామానికి నిషేధిత అంబర్ ప్యాకెట్లను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. గుట్కా ప్యాకెట్లను, ఆటోను స్వాధీనం చేసుకొని, నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ తెలిపారు. అంబర్ ప్యాకెట్ల విలువ సుమారు రూ.19,993 ఉంటుందని సీఐ తెలిపారు. ఇందులో ఏఎస్ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, శంకర్, పోలీస్ సిబ్బంది వెంకన్న, మోహన్ తదితరులు ఉన్నారు.

## లైన్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన నూనావత్ రమేష్ నాయక్



గూడూరు మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని లైన్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సీసీ రోడ్డు పని ని మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నూనా వత్ రమేష్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నబోయిన వెంకన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ







### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్పర్తి, మార్చి27, మేజర్ న్యూస్ (సూర్య).మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం బట్టుపల్లి లోని ఏ.జి.ఆర్ గార్డెన్స్ నందు 3,14, 43,44, 45, 46, 64, డివిజన్ల లోని మైనారిటీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్ధనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు గారు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, ఎమ్మార్వో బావుసింగ్, అధికారులు, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, మైనార్టీ సోదరులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలి

### సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేత

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



దేవరుప్పుల మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను పక్కాగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, వాగ్దానాలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించి ఇంత వరకు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. రైతు రుణమాఫీ సగం మందికి వర్తించిందని, రైతు భరోసా కూడా నత్తనడకగా సాగుతుందని విమర్శించారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాల విషయం, రేషన్ కార్డుల పంపిణీ చేయకపోవడంతో పేద ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు. నవాబుపేట రిజర్వాయర్ నుండి దేవరుప్పుల మండలానికి సాగునీరు అందించే విషయం ప్రభుత్వం మరిచి పోయిందని, రైతులకు ఇచ్చిన వాగ్దానం వెంటనే అమలు చేయాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన పేదలందరికీ రాజకీయ ప్రమేయం లేకుండా ఆర్థిక సాయం అందించాలని తెలిపారు. సాగునీరు అందక ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్లకు రైతులకు క్వింటాకు రూ.500బోనస్ కూడా గత సంవత్సరం అరకొరగానే సాగిందని, ఖచ్చితంగా పూర్తిస్థాయిలో రైతులందరికీ సన్నధాన్యానికి ఇస్తున్న రాయితీ సక్రమంగా అందించాలని తెలిపారు. అనంతరం ఆరు గ్యారంటీలు అమలు చేయాలని తహశీల్దారు మహిపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి రెడ్డిరాజుల నారాయణ విజయ ఎల్లయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు

ఆత్మకూరు , మార్చి 27, మేజర్ న్యూస్ (సూర్య) ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామ మాజీ సర్పంచ్ కోరె రమేష్ తండ్రి కోరె సాంబయ్య మరణించిన విషయం తెలుసుకున్న బిజెపి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపిటిసి మానగాని శంకర్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్ వేముల సురేష్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# ఒకే దేశం ఒకే ఎన్నిక : భాజపా దృష్టికోణం

### ఏకాకలిక ఎన్నికల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి
### మండల కేంద్రంలో నిర్వహించిన వర్క్ షాప్ లో భాజపా జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి



రేగొండ, మార్చి 27,మేజర్ న్యూస్ (సూర్య) : ఒకే దేశం ఒకే ఎన్నిక అనేది భాజపా దృష్టి కోణమని, ఏకకాలిక ఎన్నికలు నిర్వహించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని భాజపా జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఈ అంశంపై భాజపా మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపయ్య హాజరయ్యారు. అనంతరం నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రాల్లో ఎన్నికలు వేరువేరుగా నిర్వహించడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటుపడుతుందన్నారు. దీని దృష్ట్యా భాజపా ఏకకాలిక ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించిందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల ప్రతి ఎన్నిక కోసం ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా అవుతుందన్నారు. అలాగే ప్రభుత్వాలు పాలనపై దృష్టి సారించేందుకు కూడా వీలవుతుందని, పాలనా పనులకు అంతరాయమవ్వకుండా ఉంటాయన్నారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిపితే ఎన్నికల నిర్వహణ భారం తగ్గి సిబ్బంది వినియోగం మెరుగుపడుతుందన్నారు. ఈ విధమైన ఎన్నికలతో తరచూ ఎన్నికల కోడ్ లు పడకుండా అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం కలగకుండా ఉంటుందన్నారు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరుగుతుందన్నారు. ఏకకాలిక ఎన్నికలు నిర్వహించడం అనేది భాజపాకు దేశ ప్రజల ప్రయోజనాల మీద ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచంద్రారెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రసాద్ రావు, భాజపా జిల్లా నాయకులు పోలసాని తిరుపతి రావు,సుంకరి మనోహర్, మాజీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, శ్రీధర్, బిజెవైఎం జిల్లా నాయకులు గాలిఫ్, కిరణ్, శంకర్, పెండ్యాల రాజు, మల్లేష్, కూరాకుల మల్లన్న, దేవేందర్,రాకేష్,శివకృష్ణ, రాజకుమార్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి..






స్టేషన్ ఘనపూర్, మార్చి27,మేజర్ న్యూస్(సూర్య):లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.సీఐ వేణు కథనం ప్రకారం మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన బండ హరీష్ ( 28) గురువారం మధ్యాహ్నం 11:30 గంటలకు చాగల్లు గ్రామం శ్రీధర్ వైన్స్ సమీపాన163 వ జాతీయ రహదారిపై వాటర్ ట్యా%శీ%కర్ తో డివైడర్ మధ్యలో గల చెట్లకు నీళ్ళు పట్టుచున్నాడు. ఈ క్రమంలో జనగాం వైపు నుంచి హన్మకొండ వైపుకు వెళ్లే లారీని నడుపుతున్న నల్లగొండ జిల్లా, మునుగోడు మండలం, ఊకొండ గ్రామానికి చెందిన డ్రైవర్ సిద్దగోని స్వామీ అతివేగంగా, అజాగ్రత్తగా లారీని నడిపుకుంటూ హరీష్ ను ఢీకొట్టగా తీవ్ర గాయాలపాలైన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ట్యా%శీ%కర్ నడిపిన రమేష్ కు స్వల్ప గాయాలయ్యాయి.మృతుని తండ్రి బండ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకుప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్, స్థానిక సీఐ వేణు,ఎస్సై వినయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పోలీసు సిబ్బంది అలాగే రెండు జేసిబిల సాయంతో వాటర్ ట్యా%శీ%కర్, లారీ మధ్యలో ఇరుక్కున్న మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కు తరలించడం జరిగిందని వివరించారు.కేసు నామోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## డివిజన్ పరిధిలోని పలు ఈద్గా లను పరిశీలించిన కార్పొరేటర్



గీసుగొండ మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్, జాన్ పాకలోని ఈద్గా లలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు పాల్గొనే ఈద్గా లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనే ప్రార్థనలలో ఇబ్బంది కలగకుండా ఈద్గా లను క్లీన్ చేసి ఎత్తు పల్లాలు వున్న దగ్గర కంకర చూర పోసి టెంట్ లు,ఈద్గాలలో రంగులు వేసే పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు.